# మన చిత్రాలలోని స్త్రీ పాత్రలు



సెల్యూలాయిడ్‌లో రూపొందుతూన్న పాత్ర ఉజ్జ్వలంగా వుండడానికి నటీనటులకి కొన్ని 'దోహదాలు' చాలా అవసరం అని నేను భావిస్తాను. ఈ దోహదాలను అందివ్వడంలో, దర్శకులూ, టెక్నీషియనులూ కొంత కొంత ప్రత్యేక శ్రద్ధాసక్తుల్ని తీసుకోవడం చిత్రంలోని పాత్రచిత్రణ పటిష్టంగా వుండడానికి కొంతయినా కారణభూతం కావచ్చు. చిత్రంలోని పాత్రలకి, ఆర్టిస్టుల్ని ఎన్నుకునే ముందు పూర్తిగా కథ వినిపించడమూ, సంభాషణలతో సహా ఆయా ఆర్టిస్టులకు సంబంధించిన అన్ని సన్నివేశాలనుగూర్చి ముచ్చటించడమూ ఈనాడు మరీ అవసరమేమో. షూట్ చేయబోయేముందు - నాటి షూటింగుకి సంబంధించిన సన్నివేశాలను ముఖ్య సాంకేతిక వివరాలను, అంటే షూటింగ్ స్క్రిప్టును నటీనటులకు విప్పిచెప్పినందువల్ల చిత్రంలోని సన్నివేశాలు రసాత్మకంగా సెల్యులాయిడ్‌లో మలచబడతాయని నిస్సందేహంగా చెప్పొచ్చు. నటీనటులకి ఈవిషయాలు తెలుసుకునే అవకాశాన్ని ఇంతవరకూ ఎవరూ కలిగించడంలేదు.

ఈనాడు చిత్రాల్లోని పాత్రలు పుష్టికరంగా కనబడాలంటే, ఆర్టిస్టులకి ఈ విషయాలు క్షుణ్ణంగా తెలియవలసిన అవసరం కనిపిస్తోంది. చాలామంది అనవచ్చు — ఆర్టిస్టుకి ముందుగానే కథనంతా వినిపించడం ఎందుకూ అని! సంభాషణాన్ని, సన్నివేశాన్ని ముందుగానే చెప్పడం ఎందుకూ అని! షూటింగ్ స్క్రిప్టుతో ఆర్టిస్టుకి వివరించడం ఎందుకూ అని! దీనికి నేను చెప్పే సమాధానం ఒక్కటే. వీటన్నిటిబలం పుంజుకున్ననాడే ఆర్టిస్టు ఆపాత్రలో సజీవంగా నిలబడగలుగుతుంది. లేకపోతే చిత్రంలోని ఆర్టిస్టు మనుగడ ఎంతో ఆర్టిఫిషియల్‌గా ఉంటుంది — పూచినపువ్వులా ఉండక, కాగితం పువ్వులా తయారవుతుంది. అందుకే దర్శకుల దగ్గరనుంచీ, టెక్నీషియనుల దగ్గరనుంచీ - ఆర్టిస్టులకి ఈ 'దోహదాలు' కావాలీ అని అంటున్నది.

శ్రీమతి యస్. జానకి

## చిత్రాల్లో స్త్రీ పాత్రలు

నేను విమర్శిస్తున్నానని పొరపాటు పడవద్దు. నా అభిప్రాయాన్ని మాత్రమే వ్యక్తం చేస్తున్నాను. మన తెలుగు చిత్రాలలో కానవస్తూన్న స్త్రీ పాత్రలు—నిజానికి అర్భక శిశువుల్లా ఉన్నాయనిపించడంలేదూ? కొన్ని కొన్ని సందర్భాలలో మరీ అసహజంగా ఉన్నారేమో అనడం అతిశయించి చెప్పడం కాదు.

బాక్సాఫీసుని దృష్టిలో ఉంచుకొంటూ నిర్మాత-తనకి తోచిన విధంగా చిత్రంలోని స్త్రీపాత్రలు ఉండాలనడం కద్దు. ఆర్థికవిజయం కోసం నిర్మాత తాపత్రయపడతాడు. అదితప్పదేమో! కానయితే ఈవ్యవహారానికి తాను కొత్తవాడు కనక-ఈబాధ్యతని, అంటే విజయవంతం కాగల ఇతివృత్తాన్ని అందించిన రచయితనే 'బుక్' చేసుకొని ఈబాధ్యతని అతని మీదే వేయడంచాలా మంచిదేమో!

నిర్మాత సూచిస్తూన్నట్లు అసందర్భంగా నయినాసరే-పాత్రపోషణకి తయారవకుండా, ఇతివృత్తాన్ని సహజంగానూ, సజీవంగానూ పోషించి తనవ్యక్తిత్వాన్ని కాపాడుకొనుటకు రచయిత ఎప్పుడూ సన్నద్ధుడై ఉంటే ఎంత బావుంటుంది. పాత్రలు అంటే రచయిత సృష్టిలో రూపొందిన పిల్లలు. అపిల్లలకి అపకారం జరిగిపోతుంటే-నిర్లక్ష్యం చెయ్యడమూ, తనని కానట్లు ఊరుకోవడమూ- హృదయాన్ని ఖూనీ చేసుకోవడమే అంటే కాదనేవాళ్లుండరేమో.

స్త్రీ పాత్రలు "బాక్సాఫీసు దృష్టికి" ఎలా బలిఅయిపోతున్నారో చూడండి.

ఈ సందర్భంలో ఒక చిన్న ఉదాహరణని చెప్పకుండా వుండలేకపోతున్నాను. ఇది నేను మరువని, మరచిపోలేని అనుభవం.

నా వయస్సు పదహారు సంవత్సరాలు. నిజజీవితంలో కాదుసుమండీ, ఒక చిత్రంలో! పెళ్లీ పెటాకులూఅయి "ఆమె"- అంటే నేను వేసినపాత్ర- కాపురం చెయ్యడానికిపోతుంది. ఆమె గర్భవతి అవుతుంది. భర్త, భార్యని అనుమానించి, నిర్దాక్షిణ్యంగా ఇంట్లోంచి గెంటేస్తాడు. ఆ తర్వాత ఆమె ముక్తాఫలగర్భంపండి చందురటి బిడ్డణ్ణికంటుంది. కాలం సాగుతూనే వుంటుంది. ఋతుచక్రం పోకడలో ఇరవై మూడు వసంతాలు దాటిపోయాయి.

అయితే ఇక్కడే నాదొక ప్రశ్న. ఈతల్లి తనకొడుకుని ఈ ఇరవైమూడు సంవత్సరాలూ ఎలా పెంచి పెద్దచెయ్యగలిగిందీ? చదువూ సంధ్యలెలా చెప్పించిందీ? ఆమె ఏంచేసి తన కొడుకుని ఇంతవున్నతుణ్ణి చెయ్యగలిగిందోమరి! చిత్రంగాలేదూ? ఇది మన చిత్రంలోని చిత్రమైనపాత్ర కాదంటారా?

ఆ తర్వాత ఆమెభర్త నిజాన్ని తెలుసుకున్నవాడై భార్యనివెతుక్కుంటూ ఇంటికివస్తాడు. అప్పటికి ఆతల్లివయస్సు 39. అందులో నూ కష్టంలోవుండిన ఆడదాయె చిత్రంలో నేను 39



http://www.maganti.org/

ఏళ్ల వయస్సుగల స్త్రీగా కనిపించక, మొట్ట మొదట వున్నట్లుగానే పదహారేళ్ల చిన్నది గానే వుండిపోయాను నా కొడుకుపక్కన

నన్ను తల్లిగా ప్రేక్షకులు చూడలేరు. చెల్లెలను కోవడానికి ఏమీ సంకేతంవుండదు.

ఆకొడుకు స్కూలునుంచి ఇంటికి వస్తూం డగా ఈమె భర్తతో ముద్దుముచ్చట్లు పోతోం టుంది. ఈదృశ్యాన్ని చూచి ఆచిన్నవాడు సిగ్గు పడతాడు. బావాచెల్లెళ్లను చూసినట్లు!!!

విన్నారా, ఈ స్త్రీపాత్ర చిత్రంలో రూపొందించిన విధానాన్ని? 39 ఏళ్ల వయస్సులో వున్న స్త్రీ మాట్లాడవలసిన మాటలులా కాకుండా — పదహారేళ్ళ వయసుది చెప్పినట్లే సంభాషణల్ని వ్రాశాడు రచయిత.

ఈ పాత్ర - నేను నటిస్తున్న ఈ పాత్ర యిలా తయారవడాన్ని నేను భరించలేకపోయాను. వయస్సు మళ్లిన ఛాయలు ఈ 39 వ పడిలో కనిపించకపోవడం - ఏమీ బాగా లేదని నేను ప్రొడ్యూసర్‌తో చెప్పాను. ఆ చిత్రానికి ప్రొడ్యూసరూ దర్శకుడు ఒక్కరే. ఏమీ ఫరవాలేదని ఖచ్చితంగా చెప్పాడాయన. తన చిత్రంలోని కథానాయకి ఎప్పుడూ "గ్లామరస్" గానే వుండాలన్నాడు. ఆ తరువాత ఏమీచెయ్యలేని స్థితిలో రచయితని, పదహారేళ్ళ పడతిచెప్పినట్లుకాక సంభాషణల్ని వయస్సు మళ్లిన ఆడది చెప్పేట్టు మార్చవలసిందని కోరేను. అధమం ఆ 39 ఏట 'రొమాన్స్' నయినా తీసివెయ్యమని అడిగాను. అందుకు రచయితకూడా విముఖతనే చూపాడు.

ఇష్టంలేకపోయినా తప్పనిసరై ఆపాత్ర నటించాను! ఈ పాత్ర నటించినందుకు నేనెంత బాధపడ్డానో ఎలా చెప్పను? వయసుకు తగ్గట్టుగా ఈ చిత్రించాడు. నా పాత్ర స్థితికి జాలిపడి, నన్ను నేనే నిందించుకున్నాను, శపించుకున్నాను

ఈ పాత్రని గురించి ఒక్క [illegible] పత్రిక అయినా విమర్శించింది గాదు! ఏమో మరి!

మరో విషయంకూడా చెప్పకుండా వుండలేకపోతున్నాను.

క్లయిమేక్సులో- అంటే చిత్రంలో తీవ్రత అందుకొంటూన్నప్పుడు స్త్రీ పాత్రని మరీ ఘోరంగా రూపొందిస్తున్న సన్నివేశాలు మనచిత్రాల్లో కనిపిస్తున్నాయి. మాంచి తీవ్రతలో ఉంటుంది సన్నివేశం. నాయకి బాధపడుతూ స్వర రాగ తాళయుక్తమయిన పాటని అందుకొంటుంది. ప్రేక్షకుడు హాలులో అడుగులు కొట్టేలాంటి ట్యూన్‌ని పెడతారు. దీన్ని నేను అసహ్యించుకొంటాను. ఇంత క్లయి



శ్రీ వాసుదేవనాయుడుగారు

వీరిని వెంకటగిరి జమీన్దారుగారు ఉద్యోగ సమయమున క్రొత్తగావచ్చిన జిల్లాపోలీసు సూపరింటెండెంటు వెంకటగిరిలో జరిగే యదార్థ విషయాలను ఎప్పటికప్పుడు తనకు తెలుపడానికి ప్రత్యేకోద్యోగిగా నియమించారు. ఈ నాయుడుగారు 18 లక్షల వరుమానంవచ్చే వెంకటగిరి జమీందారుని కారకత్రయాలకు లోబడకుండా నిర్దాక్షిణ్యంగా, నిర్మొహమాటంగా, అక్కడజరిగే విషయాలను యథాతథంగా వ్రాసిపంపుతూ సూపరింటెండెంటు కన్నులు తెరుచుకొనేటట్లు చేశారు. తను వ్రాసిన రిపోర్టు తన యినుప పెట్టెలో పెట్టుకొని తాళం వేసుకొని ప్రత్యేక నౌకరు ద్వారా యేసినదున వాడినం పంపేవాడే గాని, ఎవరిని నమ్మి వ్యవహరించకుండా నిజాయితీగా మెలిగిన పోలీసు వ్యక్తి. వీరి యదార్థ స్వరూపము యీ ఉద్యమానికి ఎ.తో పులకరించింది





http://www.maganti.org/

కేకన్నా- వైకుంఠపాళీలోని పెద్దపాము మింగినట్లే అయిపోతుంది. బాధని వ్యక్తంచేసే "సైలెంట్ ఏక్షన్స్" ఉంటే సన్నివేశానికి ఎంతబలం వస్తుంది? ప్రేక్షక హృదయంలో సన్నివేశాలు గూడుకట్టుకొని కాపురం ఉండవూ? జెనిఫర్‌జోన్స్ ఎంత బాగా చేస్తుందో అని మెచ్చుకునేవాళ్లు ఇలా ఎందుకు వ్యవహరిస్తారు?

## స్త్రీ పాత్రలు, ప్రేమ సన్నివేశాలు

ఈనాటి చిత్రాల్లోని స్త్రీపాత్రలు- ద్యోతకం చేస్తూన్న ప్రేమా, ప్రణయ సన్నివేశాలూ, చూడడానికి ఎంతో అసహజంగా ఉంటున్నాయి. ప్రణయసన్నివేశాలలో "సెక్సు"కి ప్రాధాన్యతనిచ్చి అసభ్యతకి తీసుకుపోతున్నట్లనిపిస్తోంటుంది.

మన చిత్రాల్లోని ప్రణయఘట్టాలు సహజంగా ఉండాలంటే ఈ పంచసూత్ర ప్రణాళికని పాటించడం కొంతకి కొంతయినా ఫలితాన్ని అందిస్తుందేమో!

(1) ప్రణయ సన్నివేశంలో సాధ్యమైనంత తక్కువగా సంభాషణవుండి మంచి మధురగానూ సహజంగానూ వుండాలి. (2) చిత్రమైన కదలికతోనూ, ఉజ్జ్వలమైన నటనతోనూ అట్టిట్టు సౌదామినిలా మెరిసిపోవాలి. (3) భావములో తీవ్రంఉండాలి. (4) ప్రేమికులకి కాని మరి జీవితానికి కాని సంబంధించిన పాటని పరిశీల పెట్టకుండాఉండాలి. (5) చిత్రంలో సన్నివేశం అతికినట్లు కాక సహజంగా కనిపించాలి.

## స్త్రీ పాత్రల శోక పోషణ

నేడు విడుదలవుతూన్న చిత్రాలలో కనిపిస్తున్న స్త్రీ పాత్రల శోక పోషణ మహా కటువుగానూ, ముతకగానూ వుందని చెప్పకుండా వుండడమెల్లా!

పైకు పగిలేటట్లు ఏడవడం; గొల్లేటిచాంతాడంత పొడుగైన డైలాగుని వెక్కివెక్కి ఏడుస్తూ చెప్పడం; ఒక పాత్ర బాధ, భారంతో కృంగి ఏడుస్తూంటే - ప్రక్కనున్న పాత్ర మరీ విపరీతంగా ఆ పాత్రని బాధించడం; ఏడుస్తూ ఏడుస్తూన్న పాత్ర సీరియస్‌గా పాటని అందుకోవడం - చూస్తే, ప్రేక్షకుడికి స్త్రీ పాత్రల శోకపోషణ ఒక శాపంలా అనిపించుతుంది. ఈ అసహజమైన కన్నీళ్ళవాడి ఎప్పుడు తగ్గి వాతావరణం కాస్తంత శాంతిగా ఎప్పుడు తయారవుతుందా అని ఎవ్వరికయినా అనిపిస్తుంది

ఈ శోక సన్నివేశాలను కొంచం అయినా సహజత్వంతో పోషించలేమా? పోషించవచ్చు. కాని కొంత శ్రద్ధతీసుకోవాలి.

సన్నివేశం గురించి దర్శకుడు ఆర్టిస్టుతో బాగా చర్చించాలి. 'పేథాస్' లోని నటనలో అనవసరమైన నటన, అసలే కనుపించకూడదు. ఖచ్చితంగా త్రాసుతో తూచినట్టు వుండాలి. శోకసన్నివేశాలను "షూట్" చేసేటప్పుడు, ఆర్టిస్టు "మూడ్స్"ని భంగపరచే వాతావరణం నెలకొనకుండా ఉండాలి. ఆ శోక సన్నివేశాన్ని పూర్ణంగా రిహార్సలు చేయించి ఓకె అనుకున్న తర్వాతనే "సెట్స్"కి వెళ్లాలి. మరో ముఖ్య విషయం ఆర్టిస్టు ఉపయోగించబడుతూన్న లెన్స్‌ని భరించగలదో లేదో ముందే దర్శకుడూ, ఛాయాగ్రాహకుడూ చూచుకోవాలి. లేకపోతే "లెన్స్" మార్చి-ఆర్టిస్టుని శోక సన్నివేశంలో జీవింపచెయ్యాలి. అల్లా కానినాడు "పేథటిక్ ఎఫెక్టు" రాదు, ఆర్టిస్టు నగుబాటు పాలవుతుంది, సన్నివేశమూ దెబ్బతింటుంది

## చిత్రాల్లోని పాత్రలు - స్త్రీలు

మన స్త్రీల "దృష్టి" చాలా చిత్రమైంది. చిత్రంలో కనిపిస్తూన్న నాయిక పతివ్రత. దండాలు నమస్కారాలు చేసేస్తారు. మన స్త్రీలు పాత్రలుగురించి ఆలోచించరు. అడవుల్లో నడిచి, పెనుతుఫానులాంటి కష్టాల నెదుర్కొని భర్తచేత అత్తచేత నానాహింసలకి గురిచెయ్యబడ్డా-ఆఖరున భర్త కాళ్లమీద పడితేనే మెచ్చుకోగలుగుతున్నారు. ఈ "దృష్టి", ఈమనస్తత్వం మారాలి మారితీరాలి. ఆనాడు- స్త్రీ పాత్రల రూపు నిండుగా ఉంటుంది. పుష్టిగా ఉంటుంది.

విమర్శకి - నేను కలం పట్టలేదు స్త్రీగానూ, నటిగానూ నా అభిప్రాయాలకి అక్షర రూపం యిచ్చాను. అంతే!


చూచినవారికి తృప్తి,
చూడబోయేవారికి తృష్ణకలిగించే
అద్వితీయ సాంఘిక చిత్రము!

# పెద్ద మనుషులు

వాహినీ చిత్రము

నిర్మాత-దర్శకుడు-కే.వి.రెడ్డి B.Sc (Hons)
ఇప్పుడు ఆంధ్రదేశమంతటా
ప్రదర్శింపబడుతోంది.....




http://www.maganti.org/

Source: Press Academy Website, Zamin Rythu Magazine, 1954

**Disclaimer:** This topic/article/write-up of Shavukaru Janaki gaaru has been posted here to increase the availability of some rare, forgotten and precious material for appreciation by a wider audience and with no intention what so ever of copy right violation.

Request for removal of any copyrighted material, by the owner, will be promptly complied with.

Maganti Vamsi Mohan